




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
EVENING EDITION
www.suryaa.com పేజీలు: 02 4PM






## 500 ...
## అయోధ్య రామమందిరం ... ఇదీ..

**1528**
అయోధ్యలో రాముడి జన్మస్థలమని హిందువులు భావించే చోట మొఘల్ చక్రవర్తి బాబర్ మసీదును నిర్మించాడు.

**1853-1949**
ఈ స్థలం గురించి హిందూ-ముస్లింల మధ్య హింసాత్మక ఘర్షణలు జరిగాయి. దీంతో బ్రిటీష్ వాళ్లు మసీదు లోపలి భాగాన్ని ముస్లింలకు, మసీదు వెలుపలి ప్రాంతాన్ని హిందువులకు కేటాయించారు.

**1949**
మసీదు లోపల రాముడి విగ్రహం బయటపడింది. హిందువులు ఆందోళనలు వ్యక్తం చేశారు. దీంతో మసీదును వివాదాస్పద ప్రాంతంగా ప్రకటించి మసీదుకు తాళం వేశారు.

**1950**
మసీదు లోపల బయటపడిన రామ్ లల్లా విగ్రహానికి పూజలు చేసేందుకు అనుమతించాలని ఫైజాబాద్ సివిల్ కోర్టులో రెండు పిటిషన్లు దాఖలయ్యాయి. 1959లో నిర్మోహీ అఖాడా మూడో పార్టీగా పిటిషన్ వేసింది.

**1961**
మసీదు లోపలి రామ్ లల్లా విగ్రహాన్ని తొలగించాలని కోరుతూ యూపీ సున్నీ వక్ఫ్ బోర్డు కోర్టుకు వెళ్లింది.

**1986**
కరసేవకులు బాబ్రీ మసీదును కూల్చివేశారు. తర్వాత చెలరేగిన హింసలో 2వేల మందికి పైగా చనిపోయారు.

**2001**
బాబ్రీ కూల్చివేత, హింస కేసులో స్పెషల్ జడ్జి ఆడ్వాణీ, కల్యాణ్ సింగ్ సహా 13 మందిని నిర్దోషిగా ప్రకటించారు.

**2002**
హిందూ భక్తులు వెళ్తున్న రైలుకు గోద్రాలో నిప్పు పెట్టారు. ఈ ఘటనలో 58 మంది చనిపోయారు. తర్వాత చెలరేగిన హింసలో 2వేల మందికి పైగా మృతి చెందారు.

**2010**
అలహాబాద్ హైకోర్టు అయోధ్యలోని వివాదాస్పద భూభాగాన్ని మూడొంతులుగా విభజించి.. రెండు వంతులను హిందూ పార్టీలకు, ఒక వంతును వక్ఫ్ బోర్డుకు కేటాయించింది.

**2017**
మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని సుప్రీంకోర్టు హిందూ, ముస్లిం పార్టీలకు సూచించింది. దీంతో పాటు పలువురు బీజేపీ నేతలపై నేరపూరిత కుట్ర ఆరోపణలను పునరుద్ధరించింది.

**2019**
అయోధ్యపై సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. వివాదాస్పద స్థలం మొత్తాన్ని రామ్‌లల్లాకే కేటాయించింది. మసీదు నిర్మాణా నికి 5ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కేంద్రం, యూపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

**2020**
ప్రధాని మోదీ రామాలయ నిర్మాణానికి పునాది రాయి వేశారు.

**2024 జనవరి 22**
భవ్య రామమందిరంలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ



# అయోధ్యలో వైభవంగా
# బాలరాముడి ప్రాణప్రతిష్ఠ

అయోధ్యలో అపూర్వఘట్టం ఆవిష్కృతమైంది. దాదాపు 500 ఏళ్ల హిందువుల కల సాకారమైంది. రామజన్మభూమిలో నూతనంగా నిర్మించిన మందిరంలో శ్రీరామచంద్రుడు బాలావతారంలో కొలువు దీరాడు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా సోమవారం బాలరాముడికి ప్రాణ ప్రతిష్ఠ క్రతువు జరిగింది. మేషలగ్నం అభిజిత్ ముహూర్తంలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ జరిగింది. విగ్రహ ప్రతిష్ఠకు కర్తగా వ్యవహరించారు ప్రధాని మోదీ. ఈ కార్యక్రమంలో ఉత్తర ప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్‌లతో పాటు ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ కూడా పాల్గొన్నారు. ప్రాణప్రతిష్ఠ సమయంలో ఆలయం మీద నుంచి హెలికాప్టర్‌లతో పూల వర్షం కురిపించారు. రామనామ స్మరణతో అయోధ్య మారుమోగిపోయింది. అదే సమయంలో జై శ్రీరామ్ నినాదంతో కోట్లాది హిందువులు పులకరించిపోయారు. సకలాభరణలతో అలంకరించిన బాలరాముడు.. కమలంపై



కొలువుదీరాడు. కుడి చేతిలో బాణం.. ఎడమ చేతిలో విల్లు ఉంది. ఆ దివ్యరూపం సోషల్ మీడియాకు చేరగా.. తన్మయంతో భక్తులు పులకరించిపోతున్నారు.

### వెయ్యేళ్లు చెక్కుచెదరకుండా...

అయోధ్య శ్రీరాముని మందిరి ఆధునిక ఇంజినీరింగ్‌లో ఒక అద్భుతమని, ఇది కేవలం బలమైన భూకంపాలు ,అత్యంత తీవ్రమైన వరదలను తట్టుకునేలా తయారు చేసినట్టు.అయోధ్య రామమందిరాన్ని నిర్మిస్తున్న దేశీయ నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ ప్రకటించింది. దీంతో అయోధ్య రామ మందిర నిర్మాణ శైలి వైభవం చర్చల్లోనిలిచింది. నిజంగానే ఇది వెయ్యేళ్ల పాటుచెక్కుచెదరకుండా ఉంటుంది, ఇది శాస్త్రీయంగా ఎలాంటి ఆధారాలున్నాయి లాంటి ప్రశ్నలు తలెత్తాయి. ఈ క్రమంలో బిల్డింగ్ రీసెర్చ్ సంస్థలు, నిపుణులు ఏమంటున్నారో ఒకసారి చూద్దాం.

నూతనంగా నిర్మించిన రామ మందిరంలో నేడు(జనవరి 22న) అభిజిత్ ముహూర్తంలో మధ్యాహ్న 12:29:08 సెకన్లకు బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ప్రధాని మోదీ చేతులు మీదుగా అత్యంత ఘనంగా నిర్వహించారు. జనవరి 24 నుంచి ఆలయంలోకి భక్తులను అనుమతిస్తారు. ఐఐటీ చెన్నై ఇంజనీర్లు, నిపుణుల సలహాలు సూచనలతో, అయోధ్యలో ఎల్ అండ్‌టీ రూపొందిస్తున్న శ్రీరామ దేవాలయం కేవలం ప్రార్థనా స్థలంగానే కాకుండా ప్రాచీన విశ్వాసం , ఆధునిక విజ్ఞాన సమ్మేళనంగా నిలవబోతోంది.






## రంగంపేటలో ఆకట్టుకుంటున్న
## శ్రీరాముని సైకత శిల్పం

'అంతా రామ మయం.. ఈ జగమంతా రామ మయం' అనే పాట ఎన్నో సార్లు వింటుంటాం.. ఇప్పుడు దేశవ్యాప్తంగా ఒకే నినాదం.. జై శ్రీరామ్.. 550 ఏళ్ల నాటి కల సకారం అవుతుందంటూ హిందువులు ఆనందోత్సవాల్లో మునిగి తేలుతున్నారు.. ఎటు చేసినా రామనామస్మరనే.. అన్ని ఆలయాలు.. ఈ వేడుకకు సిద్ధం అయ్యాయి.. అయోధ్యలో బాల రాముడు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరగనుండగా.. ఆ వేడుకను పురస్కరించుకుని.. ఒక్కొక్కరు.. ఒకలా రాముడిపై తమకు ఉన్న భక్తిని చాటుకుంటున్నారు.. అయోధ్యలో సోమవారం జరగనున్న శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని పురస్కరించుకొని.. రంగంపేటలో ప్రముఖ సైకత శిల్పి దేవిన శ్రీనివాస్ రూపొందించిన శ్రీరాముని సైకత శిల్పం అందరినీ ఆకట్టుకుంటుంది.



## రామనామంతో
## మార్మోగిన న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్

అయోధ్యలో నూతనంగా నిర్మించిన రామ మందిరంలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ఠాపణ కార్యక్రమం ప్రధాని మోదీ చేతుల మీదుగా అంగరంగ వైభవంగా జరగబోతోంది. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం నేపథ్యంలో అమెరికా న్యూయార్క్‌లోని ప్రఖ్యాత టైమ్స్ స్క్వేర్‌పై శ్రీరాముడి చిత్రాలను ప్రదర్శించారు. అదేవిధంగా ఆ ప్రాంగణం అంతా రామ నామ జపంతో మార్మోగింది. అక్కడ ప్రవాస భారతీయులు మన సంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు.

## 14 యేళ్ల బాలిక గొప్ప సంకల్పం.. రామమందిర నిర్మాణానికి
## ఏకంగా రూ.52 లక్షలు విరాళం

సూరత్‌కి చెందిన14 యేళ్ల బాలిక అయోధ్యలోని అయోధ్యలోని శ్రీరామ మందిరానికి విశేష విరాళం అందించింది. అయోధ్య రామ మందిరానికి ఏకంగా రూ.52 లక్షలు విరాళంగా ఇచ్చింది. రామ కథలను చదివి, వాటిని చెప్పేందుకు పలు ప్రదర్శనలు ఇచ్చింది. ఇలా బాలికకు 10 సంవత్సరాల వయస్సు నుంచి రామ కథలు చెబుతూ సేకరించిన విరాళాలను అయోధ్య రామమందిరం నిర్మాణానికి విరళంగా అందించింది. ఇంత చిన్న వయసులో అంతపెద్ద మొత్తం విరాళంగా అందించిన బాలిక ప్రస్తుతం అందరి ప్రసంశలు అందుకుంటోంది. వివరాల్లోకెళ్తే.. గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన భవికా మహేశ్వరి అనే 14 ఏళ్ల బాలిక అయోధ్యలో రామ మందిర నిర్మాణం జరుగుతోందని తెలుసుకోంది. అందుకు ప్రజలు తమకు తోచినంత విరాళాలు అందిస్తున్నారనే విషయం బాలిక చెవిన పడింది. అలా భవికా తాను 11 ఏళ్ల వయసు ఉన్నప్పటి నుంచి ఇప్పటి వరకూ 50 వేల కిలోమీటర్లు ప్రయాణించి రాముడి కథలు చెబుతూ 300పైగా ప్రదర్శనలు ఇచ్చింది. వాటి ద్వారా మొత్తంగా రూ.52 లక్షల వరకూ సేకరించింది. తాను సేకరించిన మొత్తం నగదును అయోధ్య రామాలయ నిర్మాణం కోసం ఇచ్చి తన కలను నెరవేర్చుకుంది.



## అయోధ్యకు వ్యాపారవేత్తల క్యూ..

అయోధ్య రామయ్య ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం మరి కొన్ని గంటల్లో ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి సుమారు 7000 మంది అతిధులు హాజరయ్యే అవకాశం ఉంది. ఇందులో పారిశ్రామిక వేత్తలు, సినీ పరిశ్రమకు చెందిన సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు, క్రీడాకారులు ఉన్నారు.

బాలరాముని ప్రాణప్రతిష్ఠకు హాజరయ్యే పారిశ్రామిక వేత్తలు
రతన్ టాటా
ముఖేష్ అంబానీ
నీతా అంబానీ
కుమార్ మంగళం బిర్లా
అజయ్ పిరమల్
ఆనంద్ మహీంద్రా
అజయ్ శ్రీరామ్
కె కృతివాసన్
కె సతీష్ రెడ్డి
పునీత్ గోయెంకా
SN సుబ్రహ్మణ్యన్
మురళి దివి
ఎన్ఆర్ నారాయణ మూర్తి
నవీన్ జిందాల్
నరేష్ ట్రెహాన్

## అయోధ్య రామోత్సవం స్పెషల్..
## హనుమాన్ టికెట్స్ ఒకటి కొంటే ఇంకొకటి ఫ్రీ..

ప్రస్తుతం దేశవ్యాప్తంగా రామనామం వినిపిస్తోంది. అయోధ్యలో మరికాసేపట్లో రామ మందిర ప్రారంభోత్సవం జరగనుంది. బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని వీక్షించేందుకు అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉంటే అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా మూవీ లవర్స్‌కు మిరాజ్ స్ యాజమాన్యం బంపర్ ఆఫర్ ప్రకటించించింది. హనుమాన్ కు 'బై వన్ గెట్ వన్'(ఒక టికెట్ కొంటే ఇంకొకటి ఉచితం) ఆఫర్ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. బుక్ మైషోలో 'MIRAJBOGO' అనే కోడ్‌ను ఉపయోగించి ఈ ఆఫర్‌ను వినియోగించుకోవచ్చని తెలిపింది. అయోధ్య రామోత్సవం సందర్భంగా ఈ ఆఫర్ ఒక్కరోజు మాత్రమేనని వెల్లడించింది. ఇప్పటికీ హనుమాన్ ను చూడకపోయి ఉంటే వెంటనే మిరాజ్ స్ ఆఫర్‌ను వెంటనే వినియోగించుకోండి అంటూ తెలిపింది. అలాగే హనుమాన్ ప్రతి టికెట్‌పై వచ్చే 5 రూపాలయలను అయోధ్య రామ మందిరానికి విరాళంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే ఆదివారం (జనవరి 21) ఏకంగా హనుమాన్ టికెట్లపై వచ్చిన ఆదాయంలో 2.66 కోట్ల రూపాయలను బాలరాముడికి విరాళంగా అందజేసింది.



